


# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

మంగళవారం | 18 | జూలై | 2023 | పేజీలు : 5


## మిడ్ మానేరు నుంచి ఎల్ఎండికి నీటి విడుదల

**నీటిని విడుదల చేసిన మంత్రి, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు**

రాజన్న సిరిసిల్ల, జులై 17 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా మాన్వాడ వద్ద మధ్య మానేరు నుంచి కరీంనగర్ సమీపంలోని దిగువ మానేరు జలాశయానికి సోమవారం బిసి సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్‌లు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ విజయ, సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఇల్లంతకుంట వైస్ ఎంపిపి శ్రీనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆగడాలను మితిమీరుతున్నాయి...

**శిలాఫలకాలను ధ్వంసం చేస్తూ దౌర్జన్యం చేస్తున్నారు**

**మాజీ సర్పంచ్ దేవమ్మ**

2 లో



# కేటీఆర్‌కు వ్యవసాయం తెలుసా?

జగిత్యాల, జులై 17 (మనం న్యూస్): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే నైతికత కెటిఆర్‌కు ఏ మాత్రం లేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీకి ఎడ్లు, ఎవుసం తెలియదని వ్యాఖ్యానించిన కెటిఆర్‌కు వాటిపై కనీస అవగాహన ఉందా..? అని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పూటకో మాట మాట్లాడే కెటిఆర్‌కు నోటికి వచ్చినట్లు వ్యాఖ్యానించడం అలవాటుగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్‌ను ప్రారంభించిన సమయంలో కెటిఆర్ ఎక్కడున్నాడని, ఉచిత విద్యుత్ అంశం పై ఆయనకు కనీస అవగాహన ఉందా..? అని ప్రశ్నించారు. త్యాగాల చరిత్ర కాంగ్రెస్‌దని, ఎన్నికల్లో వాగ్దానం

మిగతా 2లో..



**రాహుల్ గాంధీని విమర్శించే నైతికత కెటిఆర్‌కు లేదు**

**- రాష్ట్రంలో చంద్రబాబు వారసుల పాలన సాగుతోంది..**

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

## సర్పంచ్ ఆగడాలను మితిమీరుతున్నాయి..



రామడుగు, జులై 17 (మనం న్యూస్): రామడుగు మండలం దేశరాజ్‌పల్లి సర్పంచ్ కోలా రమేష్ ఆగడాలను మితిమీరుతున్నాయని, తాను సర్పంచ్‌గా వ్యవహరించిన సమయంలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు వేసిన శిలాఫలకాలను దౌర్జన్యంగా ధ్వంసం చేయిస్తున్నాడని మాజీ సర్పంచ్ ఎల్కపెల్లి దేవమ్మ లచ్చయ్య ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ జిఎఫ్ నిధులు లక్షా యాభై వేల రూపాయలతో 2006లో స్మశాన వాటిక పక్కన స్నానాల గదులు నిర్మించగా వాటికి సంబంధించిన శిలాఫలకాలను దౌర్జన్యంగా ధ్వంసం చేశారన్నారు. అలాగే 2016 లో మిషన్ కాకతీయ పనులకు సంబంధించి చెరువులో నిర్మించిన శిలాఫలకాలతో పాటు చెరువులో దాదాపుగా 150 పెద్ద పెద్ద చెట్లను తన ఇష్టానుసారంగా నరికించి, దళారులకు విక్రయించారని తెలిపారు. ఎల్లమ్మ గుడివద్ద ప్రభుత్వ నిధులతో నిర్వహించిన పనులకు సంబంధించిన శిలాఫలకాలను ధ్వంసం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ విషయం పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి సభ్యులు మ్యాన మురళీధర్, ఎంపిటిసి సభ్యులు వంచ మహేందర్ రెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సేవా అధ్యక్షురాలికి స్వాగతం పలికిన సేవాసమితి సభ్యులు




రామగిరి,జూలై 17 మనం న్యూస్ : సోమవారం రామగిరి అతిథి గృహంలో జరిగిన కార్యక్రమంలో రామగుండం - 3 మరియు ఆడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సేవా అధ్యక్షురాలిగా నూతనంగా విచ్చేసిన శ్రీమతి అలివేణి సుధాకరరావు ని జియం ఏపీఏ సతీమణి శ్రీమతి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు బొకే తో స్వాగతించారు. నూతన సేవా అధ్యక్షురాలిని సింగరేణి సేవాసమితి సభ్యులు శాలువాతో సత్కరించారు. సభ్యులందరూ తమను పరిచయం చేసుకుని తాము నేర్చుకున్న వృత్తి విద్యల గురించి,తాము పొందుతున్న స్వయం ఉపాధి గురించి తెలియజేశారు. సందర్భంగా నూతన సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు మాట్లాడుతూ ఇంత మంచి అవకాశం వేరే కంపెనీలలో చూడలేము.అంత చక్కగా మహిళలు నిరుద్యోగ యువత జీవనోపాధి పొంది కుటుంబానికి ఆర్థిక చేయూత అందించే వృత్తి శిక్షణలు సింగరేణి సేవాసమితి తోనే సాధ్యం,మీరు చాలా రకాల వృత్తులు నేర్చుకున్నారు అని తెలిసి అనందంగా ఉంది. అయితే నేర్చుకున్న శిక్షణ వినియోగించి ఆర్థికంగా కుటుంబానికి సహకరించినప్పడే ఫలితం ఉంటుందని, మీరందరూ సొంత యూనిల్లు నెలకొల్పుకుని సంపాదిస్తూ నలుగురికి ఉపాధి కల్పించవలసిందిగా నేను కోరుకుంటున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి డివైపియం,సాయికృష్ణ,ట్రైని వెల్ఫేర్ ఆఫీసర్,సేవా సమితి సభ్యులు రాణి,సుజాత,సుధ,ఆస్మ,ఆశ్వని,స్వప్న,సంధ్య,మొదలైన వారు పాల్గొన్నారు.

# కెటిఆర్‌కు వ్యవసాయం తెలుసా..?

మొదటి పేజీ తరువాయి..

చేయక పోయినా రైతులను రుణ విముక్తి చేయాలని ఏక మొత్తంలో లక్ష రుణ మాఫీ చేశామని, కాంగ్రెస్ పాలనలో పంట రుణాలు పూర్తి గా మాఫీ చేశామని గుర్తు చేశారు. రుణ మాఫీ పేరిట బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి, నాలుగేళ్లు గడుస్తున్నా మాఫీ చేయకుండా దాటవేసే ధోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ళ నుండి 4 శాతం వడ్డీ రాయితీ చెల్లించలేదని, విత్తన రాయితీ లేదని, రుణ మాఫీ అమలు చేయకపోవడంతో వడ్డీ భారం రైతులపై పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 26 నుండి రోజుకో ఎకరం చొప్పున రైతు బంధు ఇస్తామని చెప్పి నేటికీ ఐదు ఎకరాల వరకే రైతుబందు ఇచ్చారని ఇదేనా రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఉచిత విద్యుత్ ప్రకటనలో మాత్రమే ఉందని, కార్యరూపం దాల్చడం లేదని, ఉచిత విద్యుత్ పేరిట అవినీతికి పాల్పడుతున్నారని మాత్రమే రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఉద్యమ పార్టీ నుండి వచ్చిండని, స్వతంత్రంగా ఎమ్మెల్సీ గా గెలిచి వచ్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని చెబుతూ, రేవంత్ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని కేటీఆర్ కు సూచించారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో చంద్ర బాబు వారసత్వ ప్రభుత్వం నడుస్తోందని, మంత్రి పదవి రాలేదని కెసిఆర్ తెలంగాణ ఉద్యమం ఎన్నుకున్నాడని చెబుతూ కెసిఆర్ కు మంత్రి పదవి ఇస్తే తెలంగాణ ఉద్యమం చేసేవాడా అంటూ ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవకాశవాదానికి మారుపేరు అంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్, కాంగ్రెస్ చొప్పదండి నియోజక వర్గ అద్యక్షుడు మేడిపల్లి సత్యం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య,కౌన్సిలర్ నక్క జీవన్, జున్ను రాజేందర్, పుప్పాల అశోక్, మునేంధర్ రెడ్డి, చందా రాధా కిషన్, చాంద్ పాష, కాంగ్రెస్ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేహాల్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు బొల్లి శేఖర్, మైనారిటీ సెల్ పట్టణ కార్యదర్శి హబీబ్, యూత్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు,సంగనబట్ల దినేష్, ప్రభాకర్, మహిపాల్, బీరం రాజేశం, సర్పంచ్ లు నిశాంత్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలపై

## స్పందించకపోవడం సిగ్గుచేటు

### బిజెపి రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి




కరీంనగర్, జులై 17 (మనం న్యూస్): తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయితీ కార్మికులు గత 12 రోజులుగా సమ్మె చేస్తోన్నా, సిఎం కెసిఆర్, ఆయన మంత్రి వర్గం స్పందించకపోవడం సిగ్గుచేటని బిజెపి రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి విమర్శించారు. సోమవారం కరీంనగర్ రూరల్ మండల కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి, వారి ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలనే న్యాయమైన డిమాండ్లతో గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె పై కెసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. అలాగే జిల్లాలో ప్రతి సమస్య పై వెంటనే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయాల్సిన జిల్లా మంత్రి గంగుల కమలాకర్ ఆ దిశగా ప్రయత్నం చేయకుండా తన వ్యాపారం మీద, అభివృద్ధి ముసుగులో తీసుకుంటున్న కమీషన్ల మీదనే శ్రద్ద పెట్టడం దురదృష్టకరమన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాండ్లను పరిష్కరించకుంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## మూడు గంటలు కావాలా..మూడు పంటలు కావాలా

### - ఉచిత విద్యుత్ పై కాంగ్రెస్ కుట్రలను రైతులు గమనించాలి

### - కేసీఆర్ తోనే రైతులకు భవిష్యత్తు

### - రైతుబంధు సమితి అధ్యక్షుడు కుమార్ యాదవ్




రామగిరి,జూలై 17 మనం న్యూస్ : కాంగ్రెస్ చెప్తున్నట్లు వ్యవసాయానికి మూడు గంటల ఉచిత విద్యుత్ కావాలా..? లేక కేసీఆర్ అవలంభిస్తున్న మూడు పంటలు కావాలి. .రైతులు తేల్చుచకోవాల్సిన సమయం వచ్చిందని మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మేదరవేన కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం రత్నాపూర్ రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటలు ఉచిత విద్యుత్ చాలని హేళన చే స్తున్నారని విమర్శించారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు మాటలకు కొనసాగింపుగా, రేవంత్ తెలంగాణ వ్యవసాయాన్ని ధ్వంసం చేయడానికి కుట్ర పన్నుతున్నాడని ఆయన విమర్శించారు. ఒకవైపు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజును చేయడమే లక్ష్యంగా నిలవడానికి రైతుభీమా అమలు చేస్తుంటే కాంగ్రెస్ వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డదే తైతులకుసాగునీటి వివక్ష, కరెంట్ కోతలు, నిధులు, నియామకాలపై కాగా ఆంధ్రోల్లకు వత్తాసు పలికే రేవంత్‌రెడ్డి తిరిగి తెలంగాణను ఏడాదిగా మార్చే కుట్రలకు తెరలేపాడని విమర్శించారు. ఈ రోజు కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 40లక్షల ఎకరాలకు సాగునీరు అందించి 24గంటల కరెంట్ తో మరో 60లక్షల ఎకరాలకు నీటి కొరతను తీర్చి రైతు పండించిన ప్రతి గింజను కేంద్రం కొన్నాకొనకున్నా కొనుగోలు చేసి వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్న ఘనత కేసీఆర్ సర్కార్ ది అని కొనియాడారు. రైతులు ఉచిత విద్యుత్ పై కాంగ్రెస్ కుట్రను గమనించి మూడు గంటలు ఉచిత విద్యుత్ చాలన్న కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి రాకుండా తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏదరవేని శారద, సర్పంచ్ పల్లె ప్రతిమ, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేశి రవీందర్, మాజీ జెడ్పిటీసీ గంట వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గాయాల పాలైన కల్లుగీత కార్మికుడిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

### మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి

రామగిరి,జూలై 17 మనం న్యూస్ : కల్లు గీత తాడిచెట్టుపై నుండి గతనెల 20న కాళ్ళు జారి కిందపడి తీవ్ర గాయాల పాలైన మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు బోల్లపల్లి సింగరయ్య గౌడ్ కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటూ ఆదివారం ఇంటికి చేరగా కమాన్‌పూర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును,సింగరయ్య ఆరోగ్యపరిస్థితిని వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. నిరుపేద కల్లు గీత కార్మిక కుటుంబానికి చెందిన సింగరయ్యను ప్రభుత్వం తరపున ఆదుకోవాలని అధికారు8లను ఈ సందర్భంగా ఆయన కోరారు.



# దోపిడీ రాజ్యం కావాలా..?

# సంక్షేమ పాలన కావాలా..?

### కాంగ్రెస్, బిజెపిలకు ఓటేస్తే అధోగతే

### ఎమ్మెల్యే సంజయ్, జడ్పీ చైర్‌పర్సన్ వసంత

జగిత్యాల ప్రతినిధి జూలై 17( మనం న్యూస్): ఉచిత విద్యుత్ వద్దంటున్న కాంగ్రెస్, మోటార్లకు మీటర్లు పెట్టే బిజెపి దోపిడీ రాజ్యాలు కావాలా..? ప్రజలకు సంక్షేమ పాలన అందించే బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలా..? ప్రజలే నిర్ణయించుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ వసంతలు అన్నారు. సోమవారం రైతన్నలకు మూడు గంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ విధానాన్ని నిరసిస్తూ  చల్గల్ రైతు వేదిక లో రైతులతో  సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో రైతులకు ప్రాజెక్టుల నుండి నీళ్లు ఇవ్వక, 7 గంటల విద్యుత్ ఇస్తాం అని చెప్పి 3 గంటలు కూడా ఇవ్వలేక, విద్యుత్ నాణ్యత కరవై మోటార్లు కాలిపోయిన సంఘటనలు ఇంకా మర్చిపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ దళారుల కోసం, బీజేపీ ఆదాని, అంబానీ కోసం పనిచేస్తే కేసీఆర్ రైతుల కోసం పనిచేస్తున్నారన్నారు. రైతుబంధు, రైతుభీమా, ఉచిత కరెంటులాంటి సేవలతో.. దేశానికి అన్నం పెడుతున్న రైతును రాజును చేయాలన్నది కెసిఆర్ తాపత్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఇంఛార్జి ఎంపీపీ రాజేంద్రప్రసాద్, మార్కెట్ కమిటీ



చైర్మన్ నక్క రాధ రవీందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, రైతు బంధు నాయకులు బాల ముకుందం ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అసిఫ్, చల్గాల్ క్లస్టర్ పరది సర్పంచ్ లు ఎంపీటీసీ లు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ మధుసూధన్ నాయక్



మంచిర్యాల, జులై 17 (మనం న్యూస్)ః జిల్లాలో రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లుల యజమానులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లాలోని లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలోని బాయిల్డ్, పారా బాయిల్ రైస్ మిల్లులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని బాయిల్డ్, పారా బాయిల్ రైస్ మిల్లులకు కేటాయించిన సి ఎం ఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.ఆర్.ఎం. ఇండస్ట్రీస్, గాయత్రి పారాబాయి రైస్ మిల్, శివరామకృష్ణ ట్రేడర్స్, శ్రీరామచంద్ర పారాబాయి రైస్ మిల్, శ్రీరామ పారాబాయి రైస్ మిల్, రత్న గర్భ రైస్ మిల్, శివ సాయి ఈ. పి. రైస్ మిల్లులను తనిఖీ చేసి మిల్లులలోని రిజిస్టర్లు, ధాన్యం నిల్వలను పరిశీలించడం జరిగిందని తెలి

## పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



చిగురుమామిడి,జులై17( మనం న్యూస్): చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథులు గా తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనా రెడ్డి హాజరై మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు రోడ్డు సేఫ్టీ రూల్స్ పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి గా కలిగి ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని  అన్నారు.మద్యం త్రాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే శిక్ష తప్పదని, త్రిబుల్ రైడ్ , సెల్ ఫోన్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేయరాదన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు.  సీసీ కెమెరాల ప్రాముఖ్యతను, నిర్వహణ భాద్యత గురించి వివరించారు. శాంతి భద్రతల భాద్యత అందరిది అని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో  ఎస్సై సామల రాజేష్, సర్పంచ్ గుంటి మాధవి,, ఉపసర్పంచ్ కిషన్ రెడ్డి, వార్డు సభ్యులు, ట్రాక్టర్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు, డ్రైవర్లు,అట్టా ఛీటజీర్చిటట్ట గ్రామ యువకులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భిక్షాటన చేసి గ్రామపంచాయతీ ఉద్యోగుల నిరసన



హుజురాబాద్ రూరల్, జులై 17 (మనం న్యూస్)ః తమ సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులు సోమవారం హుజూరాబాద్ పట్టణంలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో డప్పు చప్పులతో ప్రదర్శనగా వెళ్లి, వ్యాపార కేంద్రాల వద్ద భిక్షాటన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మిక సంఘ మండలాధ్యక్షులు గుగ్గిళ్ల రాములు, కార్యదర్శి ఆడెపు అరవింద్, నాయకులు తునికి అభిలాష్, కొక్కుల చిరంజీవి, ఇదనాపురం సంపత్, నగునూరి మణెమ్మ, మ్యాక మహిపాల్, కోమల  తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటులో యువ జర్నలిస్టు మృతి




కోరుట్ల, జులై 17 (మనం న్యూస్): అప్పటివరకు ఎంతో ఉత్సాహంగా ఒక ప్రెస్ మీట్ లో పాల్గొన్న యువ జర్నలిస్ట్ గుండేటి కిరణ్ కొద్దిసేపటికే గుండెపోటుకు గురై మృతి చెందాడన్న వార్త తోటి జర్నలిస్టులు జీర్ణించుకోలేక శోక సంద్రంలో మునిగిపోయారు. గత 15 సంవత్సరాలుగా పాత్రికేయునిగా, ఆపరేటర్ గా, డిటిపి పత్రికల క్యాలెండర్, డైరీలా క్రియేషన్ పనులు చేస్తూ అందరి హృదయాల్లో మంచి స్థానం సంపాదించుకున్న గుండేటి కిరణ్ సోమవారం మధ్యాహ్నం గుండెపోటుకు గురై మృతి చెందడం పాత్రికేయులతో పాటు కుటుంబ సభ్యులు స్థానికులు శోకసంద్రంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న పాత్రికేయులు మృతుని కుటుంబ సభ్యులను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, సీనియర్ పాత్రికేయులు రామ్ గోపాల్,  మన ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్, అధ్యక్ష కార్యదర్శులు చిలివేరి లక్ష్మీరాజం, అల్లే రాము పెడిమల్ల రాజు, గోడికే రాజు, చౌల నవీన్, గుండేటి రాజు, సామల్ల శ్రీనివాస్, అంజు గౌడ్, రాజా రమేష్, సుమన్ రాజేందర్ ఆది సాజిద్ అలీ, ముక్రం, గిన్నెల శ్రీకాంత్, పరామర్శించి ఓదార్చారు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుడు  కిరణ్ కు భార్య కుమారుడు ఉన్నారు. ఆయన కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ బీజేపీ కౌన్సిలర్ దాసరి రాజశేఖర్, బిజెపి నాయకులు ఇందూరి తిరుమల వాసు, సోలిపాక రమేష్, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## బావుపేట మండల ఏర్పాటు కోసం నిరాహారదీక్ష



కొత్తపల్లి, జులై 17 (మనం న్యూస్)ఃకరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని బావుపేట గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బావుపేట మండల సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహారదీక్ష చేపట్టారూారు. రైస్ మిల్లర్లు అందరూ సి.ఎం.ఆర్. ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఆయా రైస్ మిల్లుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రూ.లక్ష ఆర్థిక సహాయం అందించాలి

### కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్



కొత్తపల్లి, జులై 17 (మనం న్యూస్)ః అర్హులైన వెనుకబడిన తరగతులకు చెందిన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని బిజెపి కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు, రైతు సంఘం కన్వీనర్ చిట్కూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆర్థిక సహాయం కోసం లక్షలాది మంది దరఖాస్తులు చేసుకున్నప్పటికీ, బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న తీరుతో అనేక మందికి అన్యాయం జరుగుతుందనే అనుమానం తలెత్తుతుందని పేర్కొన్నారు. లక్షల సంఖ్యలో దరఖాస్తులు సమర్పిస్తే వందల సంఖ్యలో మాత్రమే అర్హులుగా గుర్తించడం సరైంది కాదని తెలిపారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకుల అనుచరులకే ఈ పథకాన్ని వర్తింపజేయకుండా, అర్హులైన వారిని ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# రైతులతో రాజకీయం చేయడం ఇకనైనా మానండి

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, జులై 17 (మనం న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులతో రాజకీయం చేయడం ఇకనైనా మానుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచించారు. సోమవారం కోరుట్లలోని నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల అమెరికా పర్యటనలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించిన బిఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు కొనసాగిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పేరుతో 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పి మిగతా విద్యుత్తును పక్కదారి మళ్లించి వేలాది కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడుతోందని, రైతులకు సరిపడా విద్యుత్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ కుంభకోణం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో ఆ పార్టీ నాయకులు అసత్య ప్రచారంతో ప్రజలను, రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ కరెంటు వద్దంటుందని, తాము 24 గంటల విద్యుత్‌నందిస్తున్నామని కెటిఆర్ ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. 16 గంటల విద్యుత్ కుంభకోణంలో సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ఇందులో జరిగిన అవినీతిని బయటకు తీయాలని కృష్ణారావు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదన్నారు. నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన నిజాం చెక్కర కర్మాగారాన్ని పూర్తిగా మూసివేయించిన ఘనత కెసిఆర్‌కు దక్కిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రైతాంగాన్ని అన్ని విధాల అష్టకష్టాలపాలు చేస్తున్నారని, రైతులు పండించిన ధాన్యం సేకరణ సమయంలో రైస్ మిల్లర్లు క్వింటాలుకు 8 కిలోల ధాన్యాన్ని కోత విధించారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ త్వరలోనే గద్దె దిగుతుందని రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రాంత ప్రజలు సరైన తీర్పు ఇస్తారని ఆయన



పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు నయిం, ప్రధాన కార్యదర్శి తుపాకుల బాజన్న, కార్యదర్శులు మ్యాకల నర్సయ్య, దండవేని వెంకట్, సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్, మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజి రెడ్డి, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్ మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు అబ్దుల్ హఫీజ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, జాగిలం భాస్కర్, చిలువేరి విజయ్, నజీముద్దీన్, జబ్బార్ బారి, వాసం అజయ్, దాసరి నవీన్, కంబ సురేష్, ఇర్షాద్ అలీ, యాదగిరి ఇద్దయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి



తిమ్మాపూర్, జులై 17 (మనం న్యూస్): మండలంలోని నేదునూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అంబేద్కర్ వాదులు హాజరై విజయవంతం చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేదునూరి సర్పంచ్ వడ్లూర్ శంకర్ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన జరుగనున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ చేతుల మీదుగా జరుపునున్నట్లు తెలిపారు. ఎంపీపీ కేతిరెడ్డి వనితా దేవేందర్ రెడ్డి, జెడ్పిటిసి ఇనుకొండ శైలజ జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ అంబేద్కర్ సంఘ నాయకులు హాజకానున్న ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు దుర్గం అశోక్, కవ్వంపల్లి అంజి,రాజయ్య, గాండ్ల శ్రీనివాస్, తూర్పాటి అజయ్,గాజా సాగర్, కమేర శ్రీనివాస్, కిన్నెర అంజి, ఆలువాల సంపత్, ఉప్పులేటి శంకర్ తదతరులు పాల్గొన్నారు.


## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి



తిమ్మాపూర్, జులై 17 (మనం న్యూస్): మండలంలోని నేదునూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అంబేద్కర్ వాదులు హాజరై విజయవంతం చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేదునూరి సర్పంచ్ వడ్లూర్ శంకర్ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన జరుగనున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ చేతుల మీదుగా జరుపునున్నట్లు తెలిపారు. ఎంపీపీ కేతిరెడ్డి వనితా దేవేందర్ రెడ్డి, జెడ్పిటిసి ఇనుకొండ శైలజ జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ అంబేద్కర్ సంఘ నాయకులు హాజకానున్న ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు దుర్గం అశోక్, కవ్వంపల్లి అంజి,రాజయ్య, గాండ్ల శ్రీనివాస్, తూర్పాటి అజయ్,గాజా సాగర్, కమేర శ్రీనివాస్, కిన్నెర అంజి, ఆలువాల సంపత్, ఉప్పులేటి శంకర్ తదతరులు పాల్గొన్నారు.


## బిక్షాటనతో పంచాయతీ కార్మికుల నిరసన



వెల్గటూర్, జులై 17 (మనం న్యూస్): గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గాజుల రాజయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల న్యాయమైన 14 డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రతతో పాటు వైద్య, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కనీస వేతనం 19,500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మ్యాకల పోచయ్య, ఆరెల్లి సత్తయ్య మార్కాపురం రాజయ్య అల్క ప్రభాకర్ ,కుశన పల్లి, గంగయ్య, బోయిని రాజు బచ్చల పోషవ్వ, ఉప్పులేటి కళావతి ఆరెల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## సమస్యలు పరిష్కరించాలని టిఎస్‌యుటిఎఫ్ ధర్నా

కొమురంభీం ఆసిఫాబాద్, జులై 17 (మనం న్యూస్): గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైద్య శాంతి కుమారి, సోయం ఇందురావులు మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయులు పాఠ్యబోధనతోపాటు హౌజ్ మాస్టర్, కేర్ టేకర్, డిప్యూటీ వార్డెన్, సూపర్వైజరీ స్టడీస్, నైట్ స్టే, ఎస్కార్ట్ తదితర ఎన్నో విధులను నిర్వహిస్తున్నారన్నారు. 24 గంటలు పనిచేస్తూ విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుతున్నారని చెప్పారు. అయినా ఉపాధ్యాయుల శ్రమకు తగిన వేతనం గానీ, కష్టానికి తగిన గుర్తింపుగానీ లభించడంలేదన్నారు. నిర్వహణలో ఏమాత్రం తేడావచ్చినా కఠిన శిక్షలు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు శారీరక శ్రమతో పాటు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు. వారిపై బోధనేతర పనుల భారం తగ్గించాలని, స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్కో సొసైటీలో ఒక్కో రకంగా పరిపాలన, ఆజమాయిషీ కొనసాగుతున్నదని చెప్పారు. బోధనా సమయాల్లో సైతం ఏకరూపత లేదన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు సమాన సంఖ్యలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, గెస్ట్, పార్ట్ టైం టీచర్లు పనిచేస్తున్నారని వివరించారు. వారికి కనీస వేతనాలు లభించటం లేదన్నారు. ఈ క్రమంలో గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండలాధ్యక్షులు సింగతి ఉపేందర్, సత్యనారాయణ, హేమంత్ షిండే, తంగడిపల్లి రమేష్ కోట తిరుపతి, చంద్రయ్య,శంకర్,లలిత,ప్రేమల, స్వప్న, భాగ్యలక్ష్మి,మాన్క, వెంకటేష్, మారుతి, మహేష్ ,తదితర సాంఘిక సంక్షేమ, గిరిజన శాఖ, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బోనాల పండుగ సంబరాలు



జగిత్యాల ప్రతినిధి, జులై 17 (మనం న్యూస్): ఆషాఢ అమావాస్యను పురస్కరించుకొని రాయికల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ లలితాంబికా శక్తిపీఠం ఆలయంలో బోనాల మహోత్సవాన్ని కన్నుల పండువగా ఏర్పాటు చేశారు. సోమవారం మహిళలు బోనాలను వెంటబెట్టుకొని వచ్చారు. డప్పు చప్పుళ్ల మధ్య బోనాలు ఎత్తుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి దేవికి సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ గురూజీ మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సందనవేని గంగాధర్, ఆలయ కార్యవర్గ సభ్యులు, మహిళలు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

### మూడు గంటల విద్యుత్ కావాలా..?

# మూడు పంటలకు కావాలా..?



**- రైతులే తేల్చుకోవాలి**

**- కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ చీకటి రోజులే...**

**: ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి**

ఇల్లందకుంట, జులై 17 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నట్లుగా మూడు గంటల విద్యుత్ కావాలా..? బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తోన్న మూడు పంటలకు సరిపడా ఉచిత విద్యుత్ కావాలా..? రైతులే తేల్చుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను రద్దు చేయాలన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు పునరావృతమవుతాయని వ్యాఖ్యానించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్, కెటిఆర్‌ల నాయకత్వంలో రైతే రాజన్న ఆలోచనతో ముందుకెళుతున్న ప్రభుత్వం రైతుల పట్ల అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. రైతులందరు రాత్రులంతా కరెంట్ కోసం పడిగాపులు గాసిన రోజులు పోయి, నిరంతరం విద్యుత్ సౌకర్యంతో గుండెపై చేయి వేసుకుని వ్యవసాయం చేసుకునే రోజులు వచ్చాయన్నారు. తెలంగాణ ఉద్యమమే కరెంటు సమస్యల నుంచి పుట్టిందన్నారు. విద్యుత్ కోసం పోరాడిన రైతులను కాల్చి చంపింది చంద్రబాబునాయుడు కాదా అని ప్రశ్నించారు. 2001లో కరెంట్ కోసం ఉద్యమం ఎత్తుకున్న కెసిఆర్, అధికారంలోకి వచ్చిన అనంతరం అన్నదాతల సంక్షేమం కోసం 24 గంటల పాటు నిరంతర విద్యుత్ నందిస్తోన్న విషయం గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించినట్లుగా మూడు గంటల కరెంట్ కావాలా? మత పిచ్చి లేపే బిజెపి ప్రభుత్వం కావాలా? మూడు పంటల ప్రభుత్వం కావాలా? ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపిలు చేసిన సర్వేలో తాను విజయం సాధిస్తానని తేలడంతో ఆయా పార్టీల నాయకులు జీర్ణించుకోలేక చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. తనకు ఒక్క అవకాశమివ్వాలని అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్నారు. ఇల్లందకుంట దేవస్థానాన్ని 24 కోట్ల రూపాయల నిధులతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ గణపతి, కెడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, ఎంపిటిసి సభ్యులు దంసాని విజయకుమార్, సంజీవరెడ్డి, ఐలయ్య, చిన్నరాయుడు, సర్పంచులు రఫీఖాన్,,రాజు, సరోజన నాగయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బంది పట్ల వివక్ష తగదు

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు**

రాజన్న సిరిసిల్ల, జులై 17 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామాలలో పల్లె ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న 50 వేల మంది పంచాయతీ సిబ్బంది గత 12రోజులుగా చేస్తున్నప్పటికి ఏ మాత్రం స్పందించకుండా వివక్ష పాటించడం తగదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు వ్యాఖ్యానించారు. సోమవారం గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె 12వ రోజుకు చేరుకోగా, సిఐటి యు ఆధ్వర్యంలో సిరిసిల్ల ఆర్డిఓ కార్యాలయం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. దీనికి జిల్లా నలుమూలల నుండి జిపి సిబ్బంది భారీగా తరలి వచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో స్కైలాబ్ బాబు మాట్లాడుతూ ఎండ, వాన, చలిలో ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్నె పంచాయతీ సిబ్బంది పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వివక్ష పాటించడం శోచనీయమన్నారు. ఈ విధులు నిర్వహిస్తోంది నూటికి 80శాతం మంది దళితులు, పేదలేనని గ్రామ పంచాయతీ కార్మికులు కావడం వల్లే వివక్ష కొనసాగిస్తున్నారా అని ఆయన విమర్శించారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల లోకూడా తమ ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించారని చెప్పారు.మోడీ స్వచ్ఛ భారత్ కేసీఆర్ పచ్చదనం పరిశుభ్రత పిలుపును చిత్తశుద్ధితో అమలు చేశారని చెప్పారు. గ్రామీణ ప్రజల జీవన విధానంలో ముఖ్య భూమిక పోషిస్తున్న పంచాయతీ సిబ్బంది కనీస కనికరం ఉండదా అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని సీఎం వాగ్దానం చేసి 9 ఏండ్లు గడిచినా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కార్మికులకు కనీస వేతన చట్టంను డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందిస్తే, ఆ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన సీఎం ఎందుకు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని విమర్శించారు. ధరలు బారెడు, జీతం జానెడు ఉంటే ఎలా అని ఎద్దేవా చేశారు. వేతనాలు పెంపు కోసం ప్రభుత్వం రూపొందించిన జీవో నెంబర్ 60 ప్రకారంగా గ్రామపంచాయతీ సిబ్బందికి 19వేల రూపాయలు ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో గొంతెమ్మ కోర్కెలు లేవని, న్యాయం, ధర్మం నీతి మాత్రమే ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలు కోసమే నేడు సమ్మె జరుగుతుందన్నారు కార్మికులను పర్మినెంట్ చేస్తామని వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రి గతంలో అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలు నిలబెట్టుకోలేదన్నారు. ప్రమాదవశాత్తు కార్మికులు మరణించినా కనీస ఎక్స్ గ్రేషియో ప్రభుత్వం ఇవ్వలేకపోవడం సిగ్గుచేటన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించకపోవడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. పంచాయితీ సిబ్బంది అంటే ప్రజా సేవకులు వారి పట్ల ఈ ఉదాసీనత సరైంది కాదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సర్కార్ కార్మికుల హక్కులను కాలరాసే చర్యలకు ఒడిగట్టిందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎంపిటిసి సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రవెల్లి నాగరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నరసయ్య, ముక్తి కాంత అశోక్, శ్రీరామ్, సదానందం, సూరం పద్మ, గురిజాల శ్రీధర్, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్యాల నరసయ్య, అన్నల్దాస్ గణేష్, సిఐటియు జిల్లా నాయకులు మోర అజయ్, గోవిందు, లక్ష్మణ్, శ్రీనివాస్, మల్లయ్య, లక్ష్మణ్, రవీందర్, మహేష్, గంగరాజు, కృష్ణవేణి, కాంతయ్య, బాబు, నరసయ్య, సురేష్, వెంకటేష్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటించని వారికి ఎస్పీ కౌన్సెలింగ్




జగిత్యాల ప్రతినిధి, జులై 17 (మనం న్యూస్): రోడ్డు నిబంధనలు పాటించ కుండా గత రెండు రోజులుగా పోలీసుల స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడ్డ నలభై మందికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ కౌన్సెలింగ్ సెంటర్‌లో ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత రెండు రోజులుగా జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్,విత్ ఔట్ నెంబర్ ప్లేట్, ట్రిపుల్ రైడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వివిధ ప్రాంతాల్లో 40 మంది వాహనదారులను పట్టుకున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలన్నారు. జిల్లా పరిధిలోని ప్రజలందరు పోలీస్‌లకు సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబందనల ప్రకారం బిగించు కోవాలని, లేని పక్షంలో వాహనదారుడిపై ఛీటింగ్ కేసులను నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి చైన్ స్నాచింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా తనిఖీలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అనంతరం మద్యం సేవించి పట్టుబడ్డ వాహనదారులతో ఇక నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని , ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని, హెల్మెట్ తప్పకుండా ధరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన వారిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తూ రెండోసారి పట్టుబడితే వారికి జైలు శిక్ష తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రవీంద్ర కుమార్, రవీంద్ర రెడ్డి, ఆర్ఐ నవీన్, ట్రాఫిక్ ఎస్ఐ రాంచంద్రం, డిఆర్ఎస్‌బి ఎస్సై కృష్ణ, ట్రాఫిక్, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

